RNI.No. TELTEL/2010/32434


TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 58 | శుక్రవారం 26 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## ప్రైవేట్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టులో స్వల్ప ఊరట

తెలంగాణ హైకోర్టులో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు స్వల్ప ఊరట దక్కింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని మార్గదర్శకాలపై స్టే విధించింది. వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలను సంధించింది.

2



## వెనెజువెలా భూకంపాన్ని ముందే హెచ్చరించిన స్మార్ట్ ఫోన్లు!

ప్రకృతి విపత్తులు ఎప్పుడు, ఏ రూపంలో వస్తాయో ఎవ్వరం ఊహించలేము. ముఖ్యంగా భూకంపాలు, సునామీ లాంటి ప్రకృతి విపత్తులు క్షణాల వ్యవధిలోనే పెను విధ్వంసాన్ని సృష్టిస్తాయి. అయితే, సాంకేతికత సరిగ్గా పనిచేస్తే.. కొన్ని క్షణాల ముందస్తు సమాచారమే వేలాది మంది ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఆ మాటలను వెనెజువెలాలో జరిగిన భూకంప సంఘటన నిరూపించింది.

2

## సికింద్రాబాద్‌లో అగ్నిప్రమాదం..

హైదరాబాద్,

సికింద్రాబాద్‌లో గురువారం అగ్ని ప్రమాదం సంభవించింది. స్వప్నలోక్ కాంప్లెక్స్ పక్కన ఉన్న సూర్య కిరణ్ బిల్డింగ్ మొదటి అంతస్తులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భవనం నుంచి పొగ, మంటలు ఎగసిపడటంతో పరిసర ప్రాంతాల్లో కలకలం రేగింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదం కారణంగా భవనంలోని పలు అంతస్తులు పొగతో నిండిపోయాయి. భవనంలో ఉన్న వారిని సురక్షితంగా బయటకు తరలించే చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో భవనంలో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.



## తుంగభద్ర గేట్ల
# పునరుద్ధరణ చరిత్రలో నిలిచిపోతుంది

- పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉంది
- మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం
- కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు..
- చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుంది
- తమకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలని
- రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారం..
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. ఈరోజు(గురువారం) తుంగభద్ర డ్యాం కొత్త స్పీల్ వే గేట్లు ప్రారంభించారు. కర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పుకొచ్చారు.





2 లో..

## రైతులెవరూ భయపడొద్దు.. అందరికీ యూరియా అందిస్తాం



2

జిల్లాలోని చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు(గురువారం) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని చెప్పుకొచ్చారు. జులై నెలలోనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు రైతుభరోసా కింద రూ.9 వేల కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారన్నారు.

2



## నకిలీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సర్టిఫికెట్ల స్కామ్ గుట్టును రట్టు చేసిన పోలీసులు

## అక్కసుతోనే అడ్డగోలు మాటలు.. కేటీఆర్, హరీశ్‌పై మహేష్ ఆగ్రహం



2

తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇందిరాగాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదన్నారు.

## హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని రేవంత్ ఎగిరెగిరిపడుతున్నారు .. కేటీఆర్ సెటైర్లు

2



## ఎస్.ఐ.ఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలి: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

2



# తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ చరిత్రలో నిలిచిపోతుంది

### పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉంది

### మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం

### కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు..

### చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుంది

### తమకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలి

### రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారం..


### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఇంటర్నెట్ డెస్క్, అన్వేషనేత్రం ప్రతినిధి

తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. ఈరోజు(గురువారం) తుంగభద్ర డ్యాం కొత్త స్పీల్ వే గేట్లు ప్రారంభించారు. కర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పుకొచ్చారు.

**కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు..**

మనందరి కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయని తెలిపారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపో వడంతో నీరు సముద్రం పాలవుతోందని చెప్పారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి చర్చలు ఓ కొలిక్కి వచ్చాయని అన్నారు. తుంగభద్ర నుంచి 10 టీఎంసీల నీరు తమకు రావడం లేదని చెప్పారు. =ఋూ కింద రైతులకు న్యాయం జరగాలని తాము ఆశిస్తున్నామని అన్నారు. చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో



నిలిచిపోతుందని తెలిపారు. తమకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారం..

రాయలసీమ, తెలంగాణలోని లక్షలాదిమంది రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నీటి సమస్యను పరిష్కరించకపోవడంతోనే పాలమూరు వాసులు వలసలు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. నీటి సమస్యలు ఓ కొలిక్కి వచ్చాయని.. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించామని తెలిపారు. తుంగభద్రలో పూడికతీతకు సంబంధించిన వ్యవహారంపై కేంద్రమంత్రితో చర్చించామని అన్నారు. తుంగభద్ర నది ఒడ్డున జరిగిన చర్చలు అంతరాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతాయని తెలిపారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక నీటి సమస్యను సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పుకొచ్చారు. ఆయన ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తారనే నమ్మకం తమకు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**6 నెలల్లో 33 గేట్ల పునరుద్ధరించాం: సీఎం చంద్రబాబు**

రాయలసీమలోని పలు ప్రాంతాలకు సాగునీరు.. మరికొన్ని ప్రాంతాలకు తాగునీరు అందిస్తున్న ప్రాజెక్టు తుంగభద్ర అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశంలో నదుల అనుసంధానం తన కలల ప్రాజెక్టు అని ఉద్ఘాటించారు. గంగా, గోదావరి, కావేరి నదుల అనుసంధానం జరగాలని పేర్కొన్నారు. తుంగభద్ర డ్యామ్ 70 ఏళ్ల చరిత్ర ఉన్న ప్రాజెక్టు అని తెలిపారు. తుంగభద్ర తల్లికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.. అందరూ రైతులకూ నమస్కారాలు అంటూ సీఎం చంద్రబాబు కన్నడలో ప్రసంగించారు. ప్రాజెక్టు నిర్వహణ బాగుంటేనే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతోందని చెప్పారు. 6 నెలల్లో తుంగభద్ర ప్రాజెక్టు 33 గేట్ల పునరుద్ధరించామని వివరించారు. తమిళనాడుకు నీళ్లు ఇవ్వాలని 1983లో నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. నీటి సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఇవాళ ముగ్గురు సీఎంలు కలవడం చరిత్రాత్మకమని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో వల్ల కొన్ని ప్రాంతాల్లో కరవు సమస్య ఉందని తెలిపారు. నీరు ఉంటేనే చరిత్ర, నాగరికత అని.. ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని సీఎం చంద్రబాబు అభివర్ణించారు.

**ముగ్గురం సీఎంలు కలిసి చరిత్ర సృష్టిస్తాం: డీకే శివకుమార్**

కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో చరిత్రాత్మక తీర్మానం చేశామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. మూడు రాష్ట్రాల రైతుల కోసం తీసుకున్న నిర్ణయం ఓ చరిత్ర అని తెలిపారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, తాను చరిత్ర సృష్టిస్తామని చెప్పారు. అందరం కలిసి సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. మూడు రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు.

## ప్రైవేట్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టులో స్వల్ప ఊరట

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ హైకోర్టులో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు స్వల్ప ఊరట దక్కింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని మార్గదర్శకాలపై స్టే విధించింది. వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలను సంధించింది. మీరు బకాయిలు చెల్లించరు, విద్యార్థుల నుంచి కళాశాలలను ఫీజులు వసూలు చేయవద్దంటే వారు ఎలా నడుపుతారని కోర్టు ప్రశ్నించింది. అలానే ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారని అడిగింది. బడ్జెట్ సెషన్ కూడా అయిపోయినట్టు ఉందని, ఇంకా బకాయిలు ఎందుకు రిలీజ్ చేయలేదని ప్రభుత్వాని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. పెండింగ్ బకాయిలు ఎప్పటి లోగా చెల్లిస్తారో తెలపాలని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు15 లోపు బకాయిలు అన్ని క్లియర్ అవుతాయన్న ప్రభుత్వ తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలియజేశారు. ఆగస్టు 15 లోపు బకాయిలు క్లియర్ అయితే ఆరోజే మా పిటిషన్లను వెనక్కి తీసుకుంటామని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు కోర్టుకు తెలిపాయి. మరోవైపు విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వానికి, కాలేజ్ యాజమాన్యాలకు మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని వారి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ బకాయిల ద్వారా 2,3,4 ఇయర్ స్టూడెంట్స్ నష్టపోకుండా చూడాలని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ ఏడాది కాలేజీల్లో చేరుతున్న విద్యార్థులకే ఇది వర్తించేలా చూడాలని వారి తరఫు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. హైకోర్టు తదుపరి విచారణను మంగళవారానికి(జూన్ 30) వాయిదా వేసింది.

## వెనెజువెలా భూకంపాన్ని ముందే హెచ్చరించిన స్మార్ట్ ఫోన్లు!

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రకృతి విపత్తులు ఎప్పుడు, ఏ రూపంలో వస్తాయో ఎవ్వరం ఊహించలేము. ముఖ్యంగా భూకంపాలు, సునామీ లాంటి ప్రకృతి విపత్తులు క్షణాల వ్యవధిలోనే పెను విధ్వంసాన్ని సృష్టిస్తాయి. అయితే, సాంకేతికత సరిగ్గా పనిచేస్తే.. కొన్ని క్షణాల ముందస్తు సమాచారమే వేలాది మంది ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఆ మాటలను వెనెజువెలాలో జరిగిన భూకంప సంఘటన నిరూపించింది. ఈ పెను భూకంపం సంభవించడానికి కొన్ని సెకన్ల ముందే గూగుల్ పలు ఆండ్రాయిడ్ మొబైల్స్ అలర్ట్ పంపినట్లు తాజాగా తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన స్క్రీన్ షాట్లను నెటిజన్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. 'భూకంపం వస్తోంది.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి' అంటూ గూగుల్ పంపిన అలర్ట్ మెసేజ్ చూసి ప్రజలు వెంటనే అప్రమత్తమయ్యారు. తీవ్రమైన ప్రకంపనలు మొదలయ్యేలోపే సురక్షిత ప్రాంతాలకు చేరుకోగలిగారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఈ అలర్ట్ వచ్చినట్లు సమాచారం.

**గూగుల్ భూకంపాన్ని ఎలా పసిగట్టిందంటే..**

గూగుల్ సంస్థ భూకంపం వస్తుందని ముందుగా జోస్యం చెప్పలేదు. కేవలం భూమి పొరల్లో మొదలైన తొలి ప్రకంపనల సంకేతాలను అత్యంత వేగంగా గుర్తించి.. ఆ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేసింది. గూగుల్ రూపొందించిన 'ఆండ్రాయిడ్ ఎర్త్‌క్వేక్ అలర్ట్స్ సిస్టమ్' (ూఅనతీశీఱఅ జుఋతీ్త్రనఋుఎవ ూశ్రీవతీం ూaఎర్‌వఎ) ద్వారా ఇది సాధ్యమైంది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న స్మార్ట్‌ఫోన్లలో 'మోషన్ సెన్సార్లు' (యాక్సిలెరోమీటర్లు) ఉంటాయి. భూమిలో వచ్చే అతి సూక్ష్మమైన కదలికలను కూడా ఇవి గుర్తిస్తాయి. ఒకే ప్రాంతంలో వేలాది ఫోన్లు ఇలాంటి కదలికలను ఒకేసారి నమోదు చేసినప్పుడు, గూగుల్ క్లౌడ్ నెట్‌వర్క్ దానిని భూకంపంగా గుర్తించి, వెంటనే ఆ ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు పంపుతుంది.

**రెండు రకాల అలర్ట్‌లు..**

భూకంప తీవ్రతను అంచనా వేసినదాని బట్టి.. స్మార్ట్ ఫోన్లు రెండు రకాల హెచ్చరికలు ఇస్తుంటాయి. ఒకటి 'బి అవేర్ అలర్ట్'. ఇది తక్కువ తీవ్రతతో ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నప్పుడు ఇచ్చే సంకేతం. ఇక రెండోది 'టేక్ యాక్షన్ అలర్ట్'. మధ్యస్త, తీవ్ర స్థాయి భూకంపాల సమయంలో దీనిని జారీ చేస్తుంటుంది. దీన్ని టచ్ చేయగా.. భూకంపం వచ్చే అవకాశం ఉన్న పరిధిని చూపిస్తుంది. దీంతో పాటు విపత్తు సమయంలో సురక్షితంగా ఎలా బయటపడాలో తెలిపే కొన్ని సూచనలు, సలహాలు ఇస్తుంది. ప్రతి ఒక్కరి చేతిలో ఉండే స్మార్ట్‌ఫోన్‌లు ప్రస్తుతం విపత్తుల వేళ రక్షణ కవచాలుగా మారుతున్నాయి. వెనెజువెలా ప్రజలకు ఫోన్లు పంపిన ఆ కొన్ని సెకన్ల ముందస్తు హెచ్చరికే భారీ ప్రాణ నష్టం జరగకుండా నివారించిందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వాలు, టెక్నాలజీ సంస్థలు కలిసి పనిచేస్తే భవిష్యత్తులో విపత్తుల ద్వారా జరిగే నష్టాన్ని భారీగా తగ్గించవచ్చని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

## రైతులెవరూ భయపడొద్దు.. అందరికీ యూరియా అందిస్తాం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, అన్వేషనేత్రం ప్రతినిధి

జిల్లాలోని చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు(గురువారం) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని చెప్పుకొచ్చారు. జులై నెలలోనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు రైతుభరోసా కింద రూ.9 వేల కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారన్నారు. ఈ సభకు రైతు ఆశీర్వాద సభగా రైతులే నామకరణం చేశారని తెలిపారు. భారత దేశంలో అత్యధికంగా పంటలు పండించిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి అన్నారు. వ్యవసాయ రంగంలో పంటమార్పిడి విధానంలో ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో పది వేల ఎకరాలను రైతులు సాగు చేసే విధంగా సహకారం అందజేస్తున్నామని చెప్పారు. దేశంలో తెలంగాణలోనే అత్యధిక ఆయిల్ ఫాం సాగు జరుగుతోందన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తెలిపారు. రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేశామని అన్నారు. ఏడాదికి పది వేల కోట్లు నష్టం వచ్చినప్పటికీ కొనుగోలు చేస్తున్నామన్నారు. ఏడు రకాల వరి అందుబాటులో ఉందని రైతాంగానికి తుమ్మల తెలియజేశారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా ఉంచుతున్నారని... నిల్వ చేసి అధిక ధరలకు అమ్మేందుకు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరూ కూడా భయపడవద్దని.. అందరికీ యూరియా అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కోసం ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చామని.. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు. యూరియా కోసం తెచ్చిన యాప్ దేశానికే ఆదర్శమని ప్రధాని మోదీ కూడా ప్రశంసించే పరిస్థితి ఉందన్నారు. రైతాంగం పాడి పంటపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అత్యధికంగా పురుగుల మందులు వాడుతున్నారని ఇక్కడి పంటలను విదేశాలు రిజెక్ట్ చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం కష్టంలో ఉందని, నిధుల కొరత ఉందని అయినా రైతాంగానికి అండగా ఉండాలని అప్పుచేసి మరీ రైతుభరోసా ఇస్తున్నామని చెప్పారు. ఈనెల 28న రైతు ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. 28, 29 రెండు రోజుల పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సభా ప్రాంగణంలో అందుబాటులో ఉంటారన్నారు. 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ జరుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## అక్కసుతోనే అడ్డగోలు మాటలు.. కేటీఆర్, హరీశ్‌పై మహేష్ ఆగ్రహం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇందిరాగాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదన్నారు. లంబాడీల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని అనుకున్నారని.. ఆ దిశగానే తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. బావాబామ్మర్దులకు నచ్చడం లేదని మహేష్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు తగ్గకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. 1 లక్ష 78 వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మొదలు పెట్టి 5 లక్షల 78 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పారు. బస్సు యాత్ర ముగింపు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ లంబాడ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

## హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని రేవంత్ ఎగిరెగిరిపడుతున్నారు.. కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) ఆరోపించారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులు రూ.2.80లక్షల కోట్లు మాత్రమేనని చెప్పుకొచ్చారు. ఈరోజు(గురువారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అప్పు చేసి కేసీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని వివరించారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. రేవంత్‌రెడ్డి పాలనలో రియల్ ఎస్టేట్ ఆగమైందని ఆరోపించారు. ఒకప్పుడు రూ.కోట్లు పలికిన భూముల ధరలు ఎందుకు పడిపోయాయని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని రేవంత్ ఎగిరెగిరిపడుతున్నారని సెటైర్లు వేశారు. మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిన రేవంత్‌ను ఏమనాలి? అని ప్రశ్నించారు. రైతులకు కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి.. 72పైసలు కూడా తీసుకురాలేదని మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## నకిలీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సర్టిఫికెట్ల స్కామ్ గుట్టును రట్టు చేసిన పోలీసులు

హైదరాబాద్,

నకిలీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సర్టిఫికెట్ల స్కామ్ గుట్టును అల్వాల్ పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ముగ్గురు నిందితులను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు వివరాలను మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్ వెల్లడించారు. పుష్పలత (ూ2), విశాల్ (ూ3), జిరాక్స్ సెంటర్ యజమాని మహేందర్ సింగ్ (ూ6)లను అరెస్ట్ చేసినట్లు వివరించారు. వారి వద్ద నుంచి 79 నకిలీ డబుల్ బెడ్ రూమ్ పత్రాలతోపాటు మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని.. వాటిని సీజ్ చేశామన్నారు. దాదాపు 100 మంది పేదల వద్ద రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు వీరు నగదు వసూలు చేసినట్లు వివరించారు. తాను జీహెచ్ఎంసీలో సీనియర్ అధికారిని అని పేదలను పుష్పలత నమ్మించి.. ఈ మోసానికి తెర తీసిందని పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ూ1 జయరాజ్ గంగాధరన్ మృతి చెందారని చెప్పారు. ఈ కేసులో నిషా రాజ్ (ూ4), చింటూ రాజ్ (ూ5) పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. వారి కోసం గాలింపు చర్యలు



కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. తిరుమలగిరి రాధాస్వామి జిరాక్స్ సెంటర్‌లోనే ఈ నకిలీ సర్టిఫికెట్ల డిజైన్, ప్రింటింగ్ జరిగిందని వివరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో డబ్బులు అడిగే దళారులను నమ్మ వద్దని లబ్ధిదారులకు మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్ సూచించారు.

## ఎస్.ఐ.ఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలి: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,

అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నేతలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 36 వేలకు పైగా పోలింగ్ బూత్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఇప్పటికే అన్ని పోలింగ్ బూత్‌లలో బీఎల్‌ఏలను నియమించామని తెలిపారు. ఎస్.ఐ.ఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. బిహార్‌లో 76 లక్షల ఓట్లు, పశ్చిమ బెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారని.. ఆ రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేరళలో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుగానే అలర్ట్ కావడంతో కాపాడుకోగలిగామని ఎంపీ వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలోనూ అదే జరగబోతోందన్నారు. నెల రోజుల పాటు జరిగే ూ×= ప్రక్రియలో బీఎల్‌వోలు మూడు సార్లు ఇంటికి వచ్చే ప్రయత్నం చేస్తారన్నారు. తెలంగాణలో ఇప్పటికే 1 కోటి 2 లక్షల ఓట్లను అన్‌మ్యాప్ చేశారని.. అంటే దాదాపు 33 శాతం ఓట్లు అన్‌మ్యాప్ అయ్యాయని తెలిపారు. బీఎల్‌వోలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లు కూడా తొలగిపోయే అవకాశం ఉందన్నారు. 2002 ఓటర్ లిస్ట్, 2025 ఓటర్ లిస్ట్, అన్‌మ్యాప్ ఓటర్ లిస్ట్‌ను దగ్గర పెట్టుకుని పరిశీలించాలని సూచించారు. ూ×= ప్రక్రియను కాంగ్రెస్ క్యాడర్ అధిగమించాలని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నేతలు అంతా ూ×= ప్రక్రియను పరిశీలించాలన్నారు. రెండు చోట్ల ఓటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నెల రోజుల పాటు బీఎల్‌వోలు బూత్‌ను విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ప్రతి పది బూత్‌లకు ఒక సూపర్‌వైజర్‌ను, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక సూపర్‌వైజర్‌ను పెడుతున్నామన్నారు. బీఎల్‌వోలతో నాయకులు నిరంతరం టచ్‌లో ఉండి.. ూ×= జరిగే విధానాన్ని పరిశీలించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు.





శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్, స్థానిక శాసనసభ్యులు అరకపూడి గాంధీ గారితో కలిసి పాల్గొనడం జరిగింది.



ఈరోజు ఫిలింనగర్ లోని జ్ఞాని జైల్ సింగ్ నగర్ లో( ా × =) సర్ ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ ప్రారంభించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి ఖూా=చీూచీ గారు జోనల్ కమిషనర్ సంతోష్ గారు ఱజ శంకర్ గారు డి ఈ రాజేష్ గారు బిఎల్ఓ చంద్రకళ దీ ా ా జలజ గార్లతో మరియు బస్తీ నాయకులతో ప్రారంభించారు జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ గుంటి నాగేశ్ సాగర్ ఆకుల రాజు దయ్యాల దాసు రాజు ఓర్సు శీను కనతల బాలస్వామి రాజు ప్రియాంక డివిజన్ నాయకులు బస్తి నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



లి తెలంగాణ దీ=ూ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారిని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుతాడి సురేష్ కలిసి పుష్పగుచ్ఛంఇవ్వడం జరిగింది..??????????

కోనేటి నరసింహ
రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



ఈరోజు గౌతమ్ నగర్ కమిటీ హాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ మహిళా సమైక్య గ్రూపులకు పంపిణీ చేశారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు దానం నాగేందర్ గారు జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ గారు మరియు గుంటి నగేష్ సాగర్ ఆకుల రాజు అబ్దుల్ గని పోతుల మల్లేష్ ౹ూ జజ ఓర్సు శీను ఆర్ ఎల్లయ్య సంపంగి కిరణ్ గద్దల ప్రభాకర్ నక్క రాము సత్యనారాయణ రాములు భవాని సింగ్ మహిళా నాయకురాలు పద్మ దానమ్మ చంద్రమ్మ మంజులలి సమైక్య మహిళ లీడర్లు మహిళా గ్రూపు సభ్యురాలు భారీ ఎత్తున పాల్గొన్నారు మహిళలు భారీ ఎత్తున పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి దానం నాగేందర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఖైరతాబాద్ నియోజవర్గం జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ గౌతమ్ నగర్ కమిటీ హాల్ లో నిర్వహించిన ఇందరమ్మ మహిళా శక్తి చీరలు ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్న గారి చేతులమీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఫిలింనగర్ మహిళా సంఘాలు నాయకులు పాల్గొన్నారు అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలు...



2023 సార్వత్రిక ఎన్నికల నుంచే తెలంగాణ ప్రజలు దీ=ూ పార్టీకి గట్టి తీర్పు ఇస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దీ=ూ 88 స్థానాల నుంచి 39 స్థానాలకు పడిపోవడం ప్రజల అభిప్రాయానికి నిదర్శనం. ?

"2023లో మొదలైన ప్రజా తీర్పు ఇంకా కొనసాగుతూనే ఉంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, తదుపరి ఎన్నికల్లోనూ ప్రజలు అదే తీర్పును పునరావృతం చేస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది. దీ=ూ కు ప్రతిపక్ష హోదా కూడా దక్కని పరిస్థితి వస్తుంది."

--- హెచ్.ఆర్. మోహన్
అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ.

## చిట్యాలలో పీర్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు



చిట్యాల పట్టణంలో నిర్వహించిన పీర్ల పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, పీర్ల పండుగ సామరస్యానికి, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి ఆనందంగా జరుపుకునే ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.ప్రజల ఆనందాల్లో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొంటూ, నియోజకవర్గంలో శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు







## తాపీ మేస్త్రీల స్క్వేర్ ఫీట్ రేటు, కార్మికుల కూలీ పెంపు కోసం జూలై 1 నుంచి 7 వరకు పనిబంద్

**నల్లగొండ, జూన్ 25 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్లగొండ పట్టణంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికుల స్క్వేర్ ఫీట్ రేటు మరియు కూలీ రేట్ల పెంపుదల కోసం తాపీ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జూలై 1 నుంచి 7 వరకు పనిబంద్ నిర్వహించి కొత్త రేట్లు నిర్ణయించనున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దండెంపల్లి సత్తయ్య తెలిపారు.

గురువారం రామగిరిలోని భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద పనిబంద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో సిమెంట్, ఇనుము, ఇసుక, కంకర వంటి ముడి సరుకుల ధరలు భారీగా పెరగడంతో నిర్మాణ పనులు తగ్గిపోయాయని, కార్మికులకు తగినంత ఉపాధి దొరకడం లేదని అన్నారు.

ఇదే సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రస్తుతం అందుతున్న కూలీ జీవన వ్యయాలకు ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రమాద మరణ పరిహారాన్ని రూ.10 లక్షలకు



పెంచినా, దానిని బీమా సంస్థలతో అనుసంధానం చేయడం వల్ల కార్మికులకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు.

సంక్షేమ బోర్డు ద్వారా 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.9 వేల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు విద్యా ఉపకార వేతనాలు అందించాలని ఎన్నోసార్లు ప్రభుత్వాలను కోరినా స్పందన లేదని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం మాటల్లోనే పోరాటం చేస్తోందని, తెలంగాణలో కార్మిక వ్యతిరేక కార్మిక నియమావళిని అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తాపీ మేస్త్రీల స్క్వేర్ ఫీట్ రేటు, కార్మికుల కూలీ రేట్లు పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయాలకు అతీతంగా అన్ని తాపీ కార్మికులు ఐక్యంగా ముందుకు వచ్చి జూలై 1 నుంచి 7 వరకు పనిబంద్ పాటించాలని పిలుపునిచ్చారు. సమావేశాలు నిర్వహించి బిల్డర్లు, ఇంజినీర్లు, అభ్యుదయవాదులు, కార్మిక అభిమానుల సూచనలు స్వీకరించి కొత్త రేట్లు నిర్ణయించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాపీ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ నాయకులు సోలిపురం శంభిరెడ్డి, సాగర్ల మల్లయ్య, పోతేపాక సహదేవులు, గుండె రవి, తాలూకా వెంకన్న, షేక్ గౌస్, రేవెల్లి యాదయ్య, జేరిపోతుల యాదయ్య, కొండేటి అంజయ్య, గుల్లి నరేందర్, సుంకరబోయిన రవి, చింతపల్లి శ్రీను, కట్ట గోవర్ధన్, పోతేపాక వెంకన్న, బైరపుల శంకర్, రామచంద్రు, పెరిక నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

తాపీ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ, నల్లగొండ
(ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ)

## ఎస్టీ రిజర్వేషన్ల స్వర్ణోత్సవ బస్సు యాత్రలో బాలు నాయక్

**నల్లగొండ జూన్ 25 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

గిరిజనులు, ఎరుకలు, యానాది తెగలకు ఎస్టీ రిజర్వేషన్లు అమలై 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా గాంధీ భవన్‌లో నిర్వహించిన స్వర్ణోత్సవ బస్సు యాత్ర కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఎస్టీ రిజర్వేషన్లు ఎంతో దోహదపడ్డాయని చెప్పారు. గిరిజనులకు రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించి వారి అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. గిరిజనుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్



కుమార్ గౌడ్‌తో పాటు గిరిజన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. గిరిజన సమాజం సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ, మరింత అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని బాలు నాయక్ పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# సుస్థిర పాలన ఆమడ దూరం



పదవిలో ఉన్నంతకాలం విలువలకు కట్టుబడి ఉన్నానంటూ బ్రిటన్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేస్తూ కీర్ స్టార్మర్ చేసిన వ్యాఖ్యలలో నిజాయితీ లేదని భావించలేం. కానీ, సుస్థిరమైన పాలన కోసం, పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న దేశ ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైన ప్రధానుల జాబితాలో ఆయన కూడా చేరిపోయారన్నది మాత్రం కఠోర వాస్తవం. స్టార్మర్ రాజీనామాతో గత పదేళ్లలో తమ పదవులకు రాజీనామా చేసిన బ్రిటన్ ప్రధాన మంత్రుల సంఖ్య ఆరుకు పెరిగింది. పద్నాలుగేళ్ల కన్జర్వేటివ్ పార్టీ అధికారానికి తెరదించి, లేబర్ పార్టీకి ఘన విజయం చేకూర్చి పెట్టడంలో కీలకపాత్ర పోషించిన స్టార్మర్ రెండేళ్లకే పదవినుంచి దిగిపోతారని ఎవరూ ఊహించలేదు. కారణాలన్నట్లు స్టార్మర్ రాజీనామాకు కూడా కారణాలు కావలసినన్ని. అనుకోని వివాదాలు, ఊహించని పరిణామాలు ఆయన ప్రభుత్వాన్ని అతలాకుతలం చేశాయి.

ప్రధానిగా ప్రస్థానం ప్రారంభించిన అనతికాలంలోనే ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు బెడిసికొట్టాయి. దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను పట్టాలు ఎక్కించే క్రమంలో శీతాకాల ఇంధన భత్యంపై వేటు వేయడంతో దాదాపు పది మిలియన్ల మంది ఈ ప్రయోజనానికి దూరమయ్యారు. సంక్షేమ పథకాల అమలులో చేపట్టిన సంస్కరణలు కూడా ప్రజలలో అసంతృప్తికి దారితీశాయి. వీటన్నింటికీ తోడు ప్రభుత్వం ఏర్పడిన దాదాపు ఏడాదికే పన్ను ఎగవేత ఆరోపణలపై ఉప ప్రధాని పదవికి ఏంజెలా రేనెర్ రాజీనామా చేయడం స్టార్మర్ ప్రభుత్వానికి ఊహించని దెబ్బ. నైతిక విలువలతో కూడిన పాలన అందిస్తానని హామీ ఇచ్చిన స్టార్మర్‌కు ఈ పరిణామం తలవంపులు తెచ్చిపెట్టింది. తరవున అమెరికా రాయబారిగా నియమించిన పీటర్ మాండెల్సన్ వ్యవహారం ఆయనకు ఊహించని తలనొప్పులు తెచ్చిపెట్టింది. ప్రియమిత్రుడనే అభిమానంతో మాండెల్సన్‌కు ఆ పదవిని కట్టబెడితే అది తన పదవికే ఎసరు తెచ్చిపెడుతుందని అప్పట్లో స్టార్మర్ ఊహించి ఉండరు. బాలికలపై అత్యాచారాలకు పాల్పడటమే కాక, వారిని అనేకమంది ప్రముఖులకు ఎరగా వేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు మాండెల్సన్ సన్నిహితుడని తెలియడంతో స్టార్మర్ నాయకత్వ పటిమ, ఆయన నైతిక విలువలపై సందేహాలు మొదలయ్యాయి. చివరకు ఆయన ఎప్ స్టీన్ బాధితులకు క్షమాపణ చెప్పుకోవలసి వచ్చింది. ఈ ఉపద్రవాల పర్యవసానంగా స్థానిక ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘోర పరాజయం పాలు కావడం.. ఊహించినట్లే స్టార్మర్ మెడకే చుట్టుకుంది. దరిమిలా ఆయన ప్రజాదరణ సన్నగిల్లింది. అయితే, దేశీయంగా ఒడిదుడుకులను ఎదుర్కొన్నా, అంతర్జాతీయ వ్యవహారాలలో స్టార్మర్ సాధించిన విజయాలు లేకపోలేదు. ఎవరికీ కొరుకుడు పడని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం ఆయన సాధించిన విజయమే. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా, ఉక్రెయిన్‌కు బ్రిటన్ సహకారం కొనసాగుతుందని ఆయన గట్టిగా చెప్పగలిగారు కూడా. అయితే అమెరికా- ఇరాన్ యుద్ధంలో ఇతర ఐరోపా దేశాలతోపాటు బ్రిటన్ కూడా ట్రంప్ ఆగ్రహాన్ని చవిచూడవలసి వచ్చింది. లేబర్ పార్టీలో స్టార్మర్‌కు ప్రత్యర్థిగా ఎదిగిన ఆండీ బర్న్ హామ్ త్వరలో ప్రధానమంత్రి పదవి పగ్గాలు చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఉప ఎన్నికలో దిగువసభకు ఎన్నికైన మరుక్షణమే ఆయనకు ప్రధాని పదవి కట్టబెట్టేందుకు లేబర్ పార్టీ అధినాయకత్వం రంగం సిద్ధం చేస్తూ, స్టార్మర్‌ను పదవీచ్యుతుణ్ని చేయడం వెనక మూడేళ్ల తరవాత రాబోయే ఎన్నికల్లో విజయమే తమకు పరమావధి అన్న విషయం తెలుస్తూనే ఉంది. అయితే, ఎవరు అధికారంలోకి వచ్చినా, సుస్థిర పాలన అందించగలరా అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. పదేళ్లలో ఆరుగురు ప్రధానులు మారడంతో బ్రిటన్‌ను పాలించడం అంత కష్టమా? అనే ప్రశ్న అందరిలోనూ మెదులుతోంది. కొత్త ప్రధాని ఈ ప్రశ్నకు జవాబు చెప్పవలసిన అవసరం ఉంది. వలసలు, సంక్షేమ పథకాల అమలు, ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలు ఎక్కించడం వంటివి రాబోయే ప్రధానికి ఎదురయ్యే సవాళ్లు. అన్నింటికీ మించి ప్రజా విశ్వాసాన్ని చూరగొనడం మరీ ముఖ్యం. ఏదిఏమైనా, నిరంతరం మారే ప్రధానుల కారణంగా ప్రజల జీవితాల్లో మార్పు రావడం లేదనేది నిష్టుర సత్యం.

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ఠ స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

### ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

### రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

### ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.





మునుగోడు నియోజకవర్గం:-
చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో కలిసి 15 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి సెంట్రల్ డివైడర్ లో మొక్కలు నాటిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు...

# థ్యాంక్ రేవంత్ అన్న ఉప్పల్ బాగాయత్ అభివృద్ధికీ-

?38.85 కోట్లతో ఉప్పల్ బాగాయత్ రూపురేఖలు మార్చేస్తాం
రేవంతన్న ఆశీస్సులతో, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పట్టుదలతో ?38.85 కోట్లు మంజూరు.



మంజూరైన పనులు - ఒకేసారి 8 పనులుబి
రోడ్ నెం.48 ాఔ డ్రైన్లి - ఇరిగేషన్ నాలా నుండి మూసీ రివర్ వరకు - ?5.80 కోట్లు
రోడ్ నెం.55 ాఔ డ్రైన్లి - ?3.00 కోట్లు
భాగ్యత్ కమాన్ నుండి రోడ్ నెం.44 ాఔ డ్రైన్లి - ?5.00 కోట్లు
రోడ్ నెం.44 నుండి నాలా వరకు ాఔ డ్రైన్ - ?5.80 కోట్లు
రోడ్ నెం.22 ాఔ డ్రైన్లి - ఇరిగేషన్ నాలా నుండి మూసీ వరకు - ?5.80 కోట్లు
రోడ్ నెం.6 ఫేజ్-2 ాఔ డ్రైన్ - ?3.00 కోట్లు
ఫుట్‌పాత్‌ల అభివృద్ధిలి - రోడ్ నెం.48, 22, 55 ఙ మెయిన్ రోడ్ - ?5.50 కోట్లు
మల్టీ స్పోర్ట్స్ ఎరీనా - యువతకు కానుక
ఉప్పల్ భగాయత్ ఫేజ్ లేఅవుట్‌లో బేబీ పూల్, స్విమ్మింగ్ పూల్, ట్రిపుల్ జంప్, ఎయిర్ రైఫిల్ మరియు ఎయిర్ పిస్టల్ సౌకర్యాలతో బహుళ క్రీడా సముదాయం మల్టీ స్పోర్ట్స్ అరేనా నిర్మాణం ?4.95 కోట్లు
మొత్తం: ?38.85 కోట్లు

# సర్ పేరుతో ప్రతిపక్ష ఓట్ల తొలగింపే కేంద్ర లక్ష్యం

**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే కాంగ్రెస్ పోరాటం**

**సర్ ప్రక్రియలో ప్రతి ఓటును కాపాడుకునేందుకు అప్రమత్తంగా ఉండాలి**

**టీపీసీసీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల రెడ్డి**

,హైదరాబాద్,24జూన్:బీజేపీ ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా ఉండే వారి ఓట్లు తొలగింపు కోసమే సర్ ప్రక్రియను అమలు చేస్తుందని టీపీసీసీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల రెడ్డి ఆరోపించారు.బీజేపీ ఓట్లు,సీట్లతో పాటు పార్టీల చోరీకి సైతం పాల్పడుతుందని,దేశంలో పార్టీలను చీల్చే రాజకీయాలు జరుగుతున్నాయని అన్నారు. సర్ పేరుతో ప్రతిపక్ష ఓట్ల తొలగింపే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మండిపడ్డారు. ఓటు హక్కును హరించడం మానవ హక్కుల ఉల్లంఘనేనని అభిప్రాయం వ్యక్తపరిచారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతుందని,లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసే అలుపెరుగని పోరాటంలో ప్రతి ఒక్కరు మద్దతు పలుకాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై బీజేపీ దాడి చేస్తుందని ఈ దాడిని అరికట్టేందుకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలని సూచించారు.భాజపా కుట్రలకు ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ ఉదంతమే నిదర్శనం అని తెలిపారు.రాజ్యాంగ విలువలను విస్మరిస్తోన్న కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువలను కాపాడేందు కోసమే కాంగ్రెస్ పోరాటం చేస్తుందని తెలిపారు.ప్రతి ఓటు విలువైనదేనని ప్రతి ఓటును పరిరక్షిద్దామని కాంగ్రెస్ శ్రేణులను కోరారు. సర్ ప్రక్రియలో ప్రతి ఓటును కాపాడుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని,బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు.డౌట్ ఓట్లు,ఓటర్ మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని,ఓటర్ల జాబితా ఖరారయ్యే వరకు కాంగ్రెస్ శ్రేణులు అలర్ట్‌గా ఉండాలన్నారు.



# సంక్షేమమే ప్రజా ప్రభుత్వం అజెండా

**ఎప్పటికప్పుడు బిల్లుల చెల్లింపులు**

**హాస్టల్ మరమ్మతులు నెలలో పూర్తి చేయాలి**

**హాస్టళ్లు, స్టడి సర్కిళ్లు, ఓవర్సీస్ విద్యానిధిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి**





సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టంగా చెప్పారు. గురువారం నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ సెక్రటేరియట్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ డిపార్ట్ మెంట్స్ సమీక్షా సమావేశం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగింది. ఈ ఈ సమావేశంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ప్రైవేట్ భవనాల్లో వసతి పొందుతున్న విద్యార్థులను సాధ్యమైనంత మేరకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు మార్చే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలు హాస్టల్లో గురుకులాలలో మరమ్మతు పనులు ఒక నెలలోపు పూర్తి చేయాలని అధికారులను ఉపముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.7.5 కోట్ల మరమ్మతు బిల్లులను ప్రాధాన్యతతో క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. సంక్షేమ గురుకులాలు, హాస్టళ్ల రెంట్ ఛార్జీలు, డైట్, కాస్మోటిక్ ఛార్జీలకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ కు పంపాలని ఆయా శాఖ కార్యదర్శులకు ఉప ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు సంబంధించిన బిల్లులు ఏ కారణం చేతనైనా పంపక పోతే.. పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన అధికారులను హెచ్చరించారు. స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసి, యూపీఎస్సీ, గ్రూప్ సర్వీసులు, ఇతర పోటీ పరీక్షల్లో విజయశాతాన్ని పెంచాలన్నారు. సంక్షేమ శాఖలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వాటిని వెంటనే ఆర్థిక శాఖ క్లియరెన్స్ చేస్తుందని అన్నారు. అంబేద్కర్ టవర్, బాబూ జగ్జీవన్ రామ్ విద్యార్థి వసతి భవనాల నిర్మాణానికి సంభందించి నెలవారీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆయన అదేశించారు. బహుళ అంతస్తుల అంబేద్కర్ భవనంను 2027 ఏప్రిల్ 14న ప్రారంభోత్సవం నిర్వహించేలా లక్ష్యంగా పెట్టుకోవాలని అధికారులతో అన్నారు. అన్ని స్వయం ఉపాధి కార్యక్రమాలను రాజీవ్ యువ వికాసం కింద అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత ఈవీ ద్విచక్ర వాహన (స్కూటర్) పథకంకు సంభందించిన పూర్తి నివేదికను సమర్పించాలన్నారు. మెరుగైన ఆర్థిక ప్రణాళిక కోసం వార్షిక, త్రైమాసిక నిధుల అవసరాలను సమర్పించాలని తెలిపారు. అన్ని జిల్లాల్లో డా. బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల స్థాపనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ బిల్లులను క్రమం తప్పకుండా సమర్పించి క్లియరెన్స్ పొందాలని ఆయా శాఖల కార్యదర్శులకు ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజాప్రభుత్వం వచ్చాక 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు ఒకేసారి పెంచిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. పెంచడమే కాకుండా ఆ బిల్లులు అన్ని ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని ఆయన చెప్పారు. సంక్షేమ శాఖల ఆధ్వర్యంలోని అన్ని విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని అన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, 2014 నుంచి హైదరాబాద్ మినహా జిల్లాల నుంచి 1,810 మంది అభ్యర్థులు స్టడీ సర్కిళ్ల ద్వారా ఎంపిక కావడం విశేషం. కాగా.. వీరిలో దాదాపు 1,000 మంది ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంపిక కావడం విశేషం. రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్వహణకు నెలకు రూ.29 కోట్ల నిధుల అవసరం ఉందని అధికారులు ఉప ముఖ్యమంత్రికి తెలిపారు. వివిధ పథకాలు, కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ చెల్లింపులు చేయాలని అధికారులు కోరారు.బ్ రూ.27 కోట్ల పెండింగ్ అద్దె చెల్లింపులను విడుదల చేయాలని కోరారు.ఈ సమీక్ష సమావేశంలో ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఉమెన్ చైల్డ్ డెవలప్మెంట్ కార్యదర్శి శ్రీమతి అనిత రామచంద్రన్, ఎస్సీ డెవలప్మెంట్ కార్యదర్శి విజయేంద్ర బొయి, శైలజ ఐఏఎస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే సుపరిపాలన... సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా దర్బార్.

**మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు వడ్డీలేని రుణాలతో ప్రభుత్వ అండ.**

**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారు..**

ప్రజల సమస్యలను గ్రామస్థాయిలోనే తెలుసుకొని వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.
తేదీ : జూన్ 25 వ తారీకు అనగా గురువారం ఈరోజున ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఙ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి




అనసూయ సీతక్క గారు , జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల పరిధిలోని అక్కినేపల్లి మల్లారం, బ్రాహ్మణపల్లి, రాజుపేట, కత్తిగూడెం, నిమ్మగూడెం, దోమెడ, రామచంద్రునిపేట, వాడేగూడెం, రమణక్కపేట, చుంచుపల్లి, వాగుడుగూడెం గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇప్పటివరకు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల రూపంలో రూ.61 వేల కోట్లకు పైగా సహాయం అందించామని తెలిపారు. గతంలో మహిళా సంఘాలకు రూ.5 లక్షల వరకు మాత్రమే అందిన వడ్డీలేని రుణ పరిమితిని ప్రస్తుతం రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు.మహిళా సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతోందని, పాడి కేంద్రాలు, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో మహిళా సంఘాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామీణ మహిళలు సంఘాలుగా ఏర్పడి కలిసి పనిచేస్తే కుటుంబాల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రజలు జిల్లా కేంద్రాలకు తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామాల వద్దకే పరిపాలనను తీసుకువెళ్లడం ప్రత్యేక ప్రజా దర్బార్ లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రజలు అందించే ప్రతి దరఖాస్తును పరిశీలించి, వాటి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి నిర్ణీత వ్యవధిలో పరిష్కరించే విధంగా ప్రత్యేక



కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత క్రమంలో ఇండ్లను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రజలకు సులభంగా దరఖాస్తులు అందించే విధంగా ప్రత్యేక ఫార్మాట్ రూపొందించామని తెలిపారు. గ్రామాల వారీగా అందుతున్న దరఖాస్తుల ద్వారా స్థానిక సమస్యలపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, పరిష్కార చర్యలు మరింత వేగవంతం అవుతాయని తెలిపారు.ప్రతి దరఖాస్తును నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార స్థితిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని, సమస్య పరిష్కారం కాకపోతే కారణాలను కూడా ప్రజలకు స్పష్టంగా తెలియజేసే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు మంగపేట మండల కేంద్రంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఆఫీస్ భవనాల నిధుల కింద రూ.150 లక్షల వ్యయంతో నిర్మించనున్న మండల ప్రజా పరిషత్ భవన నిర్మాణ పనులకు మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం రాజుపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ భవనాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, ఏటూరు నాగారం ఏ యస్ పి మనన్ భట్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి., సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







అన్వేషనేత్రం

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పలు వివాహ వేడుకలకు హాజరై









నూతన వధూవరులను ఆశీర్వదించారు. శాలిగౌరారం మండలం అడ్లూర్ గ్రామానికి చెందిన నిమ్మగోటి శ్రీను కుమారుడి వివాహానికి హాజరయ్యారు. శాలిగౌరారం మండలం ఊట్కూర్ గ్రామానికి చెందిన ఈర్ల శైలు కుమారుడి వివాహానికి హాజరయ్యారు. నకిరేకల్ పట్టణ వాసి కుక్కడాపు యాదయ్య కుమారుడి వివాహానికి హాజరయ్యారు. కేతపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన గోపగాని లోకేష్ కుమారుడి వివాహానికి హాజరయ్యారు. వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.



తుంగతుర్తి నియోజకవర్గం

నూతనకల్ మండలంలోని గుండ్ల సింగారం లోని ఖణ= ఫంక్షన్ హాల్ లో ముక్కుడుదేవులపల్లి గ్రామానికి చెందిన ఇరుగు రాములు గారి కుమారుని వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు.

# మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ గారి స్మారకార్థం గిరిజనుల ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర

నేడు హైదరాబాద్‌లోని గాంధీభవన్ నుండి కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సూచనల మేరకు పాలకుర్తి





నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు భారీ సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గిరిజనుల అభ్యున్నతికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా తెలంగాణలో లంబాడీ, ఎరుకల, యానాది తదితర వెనుకబడిన వర్గాలను 1976లో గిరిజనులుగా గుర్తించి, విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందేందుకు రిజర్వేషన్ల ద్వారా అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. గిరిజన వర్గాలకు రిజర్వేషన్లు అమలై 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, వాటి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ బస్సు యాత్రను చేపట్టినట్లు తెలిపారు. అలాగే, గిరిజనులకు రిజర్వేషన్లు సాధించడంలో కీలక పాత్ర పోషించిన బంజారా సమాజ ప్రముఖుడు ధరావత్ రవీంద్ర నాయక్ సేవలను స్మరించుకుంటూ, ఆయనను "బంజారా గాంధీ"గా గౌరవిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, మైదంచెరువు తండా సర్పంచ్ సోనియా నరేష్ నాయక్, పెద్దబావి తండా ఉపసర్పంచ్ మహేష్ నాయక్, మైదంచెరువు ఉపసర్పంచ్ కాల్ రామ్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రవి, రాజశేఖర్, ఎస్టీ నాయకులు శ్రీను, రామోజీ నాయక్, కిషన్ నాయక్, రాజు, రాములు, రాము, బాలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారి ఆదేశానుసారం

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు మరియు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి. నేటి నుండి ప్రారంభమవుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలి.



బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, పార్టీ శ్రేణులు అందరూ కలిసి సంబంధిత దీూాలతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సవరణ, ధృవీకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం మనందరి బాధ్యత. ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు పిలుపునిచ్చారు.

????? ప్రతి ఓటరిని కలుద్దాం... ప్రతి ఓటును కాపాడుకుందాం...





పాలకుర్తిలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు పాల్గొన్నారు. నాణ్యమైన విత్తనాల వినియోగంతో రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.




# ఏకే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రైల్వే స్పేర్ పార్ట్స్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ లో ఉద్యోగావకాశలు

ఝ× పూర్తి చేసిన వారికి గొప్ప అవకాశం
లిఇమ్మీడియేట్ జాయినింగ్స్ ంఫ్రీ ఫుడ్ ంఫ్రీ అకౌమడేషన్ లి
కట్టెబోయిన అనిల్ కుమార్
ఏకే ఫౌండేషన్
ఐటిఐ జాబ్స్ ఫర్ రూరల్ యూత్
చనాగార్జునసాగర్ కన్సిట్యూన్సీ










# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు







ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు నకిరేకల్ మండల పరిధిలో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన గ్యార వెంకటయ్య కుమారుడి వివాహానికి, మార్రూర్ గ్రామానికి చెందిన నకిరేకంటి హరీష్ వివాహానికి, నర్సింహపురం గ్రామానికి చెందిన ముద్దిరెడ్డి రవీందర్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను దీవించారు. వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.





మునుగోడు నియోజకవర్గం:-
చండూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో 1 కోటి 25 లక్షల వ్యయంతో మార్కెట్ కార్యాలయ నూతన భవనానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో కలిసి శంకుస్థాపన చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు..
అనంతరం మార్కెట్ యార్డ్ ఆవరణను కలియ తిరిగి భవనాన్ని నిర్మించే ప్రదేశాన్ని పరిశీలించి భవన నిర్మాణం పై అధికారులకు కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేసిన గౌరవ ఎమ్మెల్యే...




సూర్యాపేట నియోజకవర్గం
సూర్యాపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సన్నీ స్పోర్ట్స్ దుకాణాన్ని ప్రారంభించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది గారుఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి గారు మాట్లాడుతూ దుకాణ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. స్థానిక యువతకు నాణ్యమైన, ఆధునాతనమైన క్రీడా సామగ్రి అందుబాటులోకి రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు.



సూర్యాపేట నియోజకవర్గం
చివ్వేంల మండలంలోని గండూరి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి గన్ మెన్ బర్మావత్ వీరునాయక్ గారి సోదరుని వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు









ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు నియోజకవర్గ పరిధిలోని పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామం: గుండపల్లి మహేశ్వరావు కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. చిట్యాల మున్సిపాలిటీ: మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన లక్ష్మి సైదులు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. చిట్యాల మండలం



ఏపూర్ గ్రామం: ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు వలిగొండ నర్సింహ సోదరి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామం: పల్లపు శ్రీను కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను దీవించారు. వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని, కుటుంబ సభ్యులకు అన్ని శుభాలు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.



# నార్కెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్త పరీక్ష కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

నార్కెట్‌పల్లి, ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా సంఘ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించవచ్చు: ఎమ్మెల్యేఈ సందర్భంగా









ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రస్తుతం వయస్సుతో సంబంధం లేకుండా అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మహిళా సంఘ సభ్యులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమే ప్రభుత్వ లక్ష్యంప్రజలకు ఎంత ఎక్కువ సేవ చేయగలిగితే అంత చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి విద్య మరియు వైద్య రంగాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రూ. 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని, ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఎలాంటి ఖర్చులు లేకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందున ప్రజలు ముందుకు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు.



నల్లగొండ జిల్లా
నకిరేకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "హ=" వీవఅ'ం ఔమ్ఖతీ" షోరూమ్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు..



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట

# ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి పంత్ రీఎంట్రీ!?



లక్నో సూపర్ జెయింట్స్ సారథ్య బాధ్యతలు కోల్పోయిన రిషభ్ పంత్ తిరిగి తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని లక్నోసూపర్ జెయింట్స్ పేలవ ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచిన లక్నో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుస్థానంలో నిలిచింది. ఈ సీజన్ ముగిసిన వెంటనే సారథ్య బాధ్యతల నుంచి రిషభ్ పంత్ తప్పుకున్నాడని, అతనే ఈ నిర్ణయం తీసుకున్నాడని లక్నో సూపర్ జెయింట్స్ ప్రకటించింది. లక్నో జట్టులో చేరిన తర్వాత రిషభ్ పంత్ వ్యక్తిగత ప్రదర్శన కూడా దెబ్బతిన్నది. లక్నో ఫ్రాంచైజీ వర్గాలు కూడా రిషభ్ పంత్ ఆట పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే రిషభ్ పంత్ తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ వైపు చూస్తున్నాడని టైమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఇప్పటికే ఈ విషయంపై లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకాను వివరణ కోరామని, ఆయన ఇంకా స్పందించలేదని తమ కథనంలో రాసుకొచ్చింది.ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రిషభ్ పంత్ గుర్తింపు పొందాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అతన్ని లక్నో సూపర్ జెయింట్స్ రూ.27 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అయితే అత్యధిక ప్రైజ్ ట్యాగ్ ఒత్తిడినో లేక మరే కారణమో తెలియదు కానీ రెండు సీజన్లలో రిషభ్ పంత్ తీవ్రంగా నిరాశపర్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 269, ఐపీఎల్ 2026 సీజన్‌లో 312 పరుగులు మాత్రమే చేశాడు. బ్యాటర్‌గా విఫలమైన అతను కెప్టెన్‌గానూ తడబడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలోనే అతన్ని సారథ్య బాధ్యతల నుంచి తప్పించాలనే డిమాండ్లు వినిపించాయి. లీగ్ ఆరంభంలో రిషభ్ పంత్‌ను సంజీవ్ గోయెంకా మందలించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణమాల నేపథ్యంలోనే రిషభ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్‌ను వీడేందుకు సిద్ధమయ్యాడనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌కు రీఎంట్రీ ఇచ్చినా సారథిగా కొనసాగేందుకు రిషభ్ పంత్ సుముఖంగా లేడని, కేఎల్ రాహుల్‌ను సారథిగా నియమించేందుకు ఫ్రాంచైజీ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లోనే ఈ నిర్ణయం తీసుకుంటారని ప్రచారం జరిగినా.. అది జరగలేదు. ఐపీఎల్ 2027 సీజన్‌లో కేఎల్ రాహుల్ ఢిల్లీని నడిపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్.. లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.13.25 కోట్ల భారీ ధరకు కుల్దీప్ యాదవ్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ 2022లో ఢిల్లీలో చేరిన కుల్దీప్.. 21 వికెట్లతో సత్తా చాటాడు. కానీ ఆ తర్వాత 10, 16, 15, 10 వికెట్లతో నిరాశపర్చాడు. కుల్దీప్ యాదవ్‌ను వదులుకునేందుకు ఢిల్లీ కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.





# వైభవ్ సూర్యవంశీని జట్టు నుంచి తప్పించాల్సింది

మైదానంలో గొడవకు దిగిన టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందని మాజీ క్రికెటర్, వివాదాస్పద కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ అన్నాడు. ఓ మ్యాచ్ ఆడినవ్వకుండా పక్కన పెట్టి అతనికి గుణపాఠం చెప్పాల్సిందని అభిప్రాయపడ్డాడు.ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా శ్రీలంక-ఏతో ఉత్కంఠగా జరిగిన గత మ్యాచ్‌లో భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. సూపర్ ఓవర్ అనంతరం ఎగతాళి చేసిన శ్రీలంక ఆటగాడిని వైభవ్ సూర్యవంశీ నెట్టేయడం తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించిన సంజయ్ మంజ్రేకర్.. అఫ్గానిస్థాన్-ఏతో జరిగిన మ్యాచ్‌కు వైభవ్ సూర్యవంశీని పక్కన పెట్టాల్సిందని అభిప్రాయపడ్డాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# మా ఇంటి బంగారాన్ని అభినందించిన మెగాస్టార్


స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం అనంతరం సమంత నటించిన తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. జూన్ 19న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి వసూళ్లను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సమంత, రాజ్ నిడిమోరు దంపతులతో పాటు దర్శకురాలు నందిని రెడ్డి, చిత్ర యూనిట్ సభ్యులను తన నివాసానికి ఆహ్వానించిన ఆయన, సినిమా విజయంపై శుభాకాంక్షలు తెలిపారు. సినిమా చూసిన అనంతరం చిరంజీవి తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, మా ఇంటి బంగారం చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో యాక్షన్, భావోద్వేగాలను అందంగా మేళవిస్తూ దర్శకురాలు నందిని రెడ్డి తనదైన శైలిలో వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అని పేర్కొన్నారు.



# పెద్ది తరవాత బుచ్చిబాబులో మార్పు

కొత్త సినిమా కోసం వేగం పెంచాలని నిర్ణయం

టాలీవుడ్‌లో దర్శకుడు బుచ్చిబాబు సాన గురించి మాట్లాడినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆయన కథలపై చూపించే నిబద్ధత. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించే దర్శకుల కంటే, కథను పూర్తిగా సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని పక్కాగా మలిచిన తర్వాతే సెట్స్‌పైకి తీసుకెళ్లే దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఇప్పుడు బుచ్చిబాబు తన పని విధానంలో కీలకమైన మార్పుకు సిద్ధమవుతున్నారనే చర్చ ఇండస్ట్రీలో జోరుగా సాగుతోంది. 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా అద్భుతమైన అరంగేట్రం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నారు. అయితే ఆ సినిమా తర్వాత వెంటనే కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించకుండా, తన రెండో చిత్రానికి అవసరమైన కథ, పాత్రలు, ప్రీ-ప్రొడక్షన్ పనులపై చాలా సమయం కేటాయించారు. దీంతో 'ఉప్పెన' తర్వాత ఆయన తదుపరి చిత్రం కోసం అభిమానులు, సినీ పరిశ్రమ దాదాపు కొన్ని సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది. చివరకు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. 'పెద్ది' విజయం బుచ్చిబాబు కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలిచింది. గ్రామీణ నేపథ్యం, భావోద్వేగాలతో కూడిన కథనం, పాత్రల రూపకల్పన, విజువల్ ట్రీట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆయన కథ చెప్పే తీరు, భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించే విధానానికి విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభించాయి. గతంతో పోలిస్తే చాలా తక్కువ సమయంలోనే తన తదుపరి సినిమాను ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో పోటీ తీవ్రంగా పెరిగింది. ఒక దర్శకుడు వరుస విజయాలను కొనసాగించాలంటే తక్కువ వ్యవధిలోనే కొత్త ప్రాజెక్ట్‌లను ప్రకటించడం కూడా కీలకంగా మారింది. ఈ విషయాన్ని బుచ్చిబాబు కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది.



# వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ

ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాడు. 'బాహుబలి' తర్వాత ఆయన క్రేజ్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించగా, ప్రతి సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. అయితే ఈ ఏడాది విడుదలైన 'రాజా సాబ్' సినిమా మాత్రం అభిమానులు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. ఇదిలా ఉంటే, దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ'పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 చివర్లో విడుదల చేయాలని భావించినప్పటికీ, ప్రస్తుతం ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434